ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది : 05.01.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో 12 వేల 200 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.

2. రైతు భరోసా పథకం కింద వ్యవసాయ భూమికి ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలు అందించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

3. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు మన దేశంలో పర్యటిస్తారు.

4. సిడ్నీలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చివరిదీ , ఐదవదైన టెస్ట్ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా ముందు 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

## PM - DELHI PROJECTS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలో 12 వేల 200 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవా లు, శంకుస్థాపనలు చేస్తారు. దాదాపు 4 వేల 600 కోట్ల రూపాయల విలువైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ నమో భారత్ కారిడార్‌లోని సాహిబాబాద్ , న్యూ అశోక్ నగర్ మధ్య 13 కిలోమీటర్ల విస్తీర్ణాన్ని మోదీ ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి నమో భారత్ రైలులో సాహిబాబాద్ RRTS స్టేషన్ నుండి న్యూ అశోక్ నగర్ RRTS స్టేషన్ వరకు ప్రయాణిస్తారు. ఢిల్లీ మెట్రో ఫేజ్- IVలోని జనక్‌పురి, కృష్ణా పార్క్ మధ్య దాదాపు 1,200 కోట్ల

రూపాయల విలువైన 2.8 కిలోమీటర్ల విస్తీర్ణాన్ని మోదీ ప్రారంభి స్తారు. అంతేకాకుండా, ఢిల్లీ మెట్రో ఫేజ్- IVలో దాదాపు 6,230 కోట్ల రూపాయల విలువైన 26.5 కి.మీ రిథాలా-కుండ్లీ సెక్షన్‌కు మోదీ శంకుస్థాపన చేస్తారు. న్యూ ఢిల్లీలోని రోహిణిలో సెంట్రల్ ఆయుర్వేద పరిశోధనా సంస్థ కోసం కొత్త అత్యాధునిక భవనానికి శంకుస్థాపన చేస్తారు. ఈ క్యాంపస్ అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ, వైద్య మౌలిక సదుపాయాలను అందిస్తుంది.
NSD

**TG CABINET:**

రైతు భరోసా పథకం కింద వ్యవసాయ భూమికి ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలు అందించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుం దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన 10 వేల రూపాయల సాయానికి మరో 2 వేల రూపాయలను పెంచి ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేరుతో భూమి లేని వ్యవసాయ కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్థిక సాయం చేస్తామని , భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చి న సంగతి తెలిసిందే . నిన్న హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాల గురించి విలేకరుల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు జారీ చే స్తామని, 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26 నుంచి ఈ మూడు పథకాలను అమలు చే స్తామని తెలిపారు. సాగుకు నోచుకోని భూములు , కొండలు, మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్న చోట , రోడ్ల కోసం సేకరించిన భూములు , రియల్ ఎస్టేట్ , పరిశ్రమల కోసం మార్చిన వ్యవసాయ భూములు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన భూములు రైతు భరోసా పథకానికి వర్తించవని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు అన్ని పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి రైతు భరోసాకు ఏయే భూముల కు అర్హ త ఉంటుందో , వేటికి ఉండవో ప్రజలకు

తెలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**MSL**
**US NSA - INDIA VISIT**

అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సుల్లివన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు మన దేశంలో పర్యటి స్తారు. ఈ పర్యటనలో - విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ , జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ తో సహా పలువురు ప్రముఖులతో జేక్ సుల్లివన్ సమావేశమవుతారని వైట్‌హౌస్ పేర్కొంది. అజిత్ దోవల్‌తో జరిగే సమావేశంలో అంతరిక్షం , రక్షణ, వ్యూహాత్మక సాంకేతిక సహకారంతో పాటు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భాగస్వామ్య భద్రతలపై చర్చిస్తారని, IIT ఢిల్లీని సందర్శించి అక్కడ భారతీయ పారిశ్రామికవేత్తల తో భేటీ అవుతారని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి సీన్ సవెట్ ఒక ప్రకటనలో తెలిపారు.

NSD

**AMITHSHA**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌ను నిన్న తమిళనాడులోని కొయంబత్తూర్ లో కలిశారు. శ్రీ సద్గురు జగ్గీ వాసుదేవ్ జీని కలవడం చాలా సంతోషంగా ఉందని హోం మంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. భారతీయ ఆధ్యాత్మికత, సమాజాలను మార్చడంలో ఫౌండేషన్ పాత్ర గురించి ప్రస్తావించారు. అమిత్ షా ట్వీట్‌పై సద్గురు జగ్గీ వాసుదేవ్ స్పందిస్తూ , హోంమంత్రి అమిత్ షా ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు . 2022లో, సద్గురు తన 'జర్నీ టు సేవ్ సాయిల్ ' ప్రచారంలో భాగంగా లండన్ నుండి భారతదేశానికి 100 రోజుల మోటార్ సైకిల్ ప్రయాణాన్ని పూర్తి చేశారు . నేలను సారవంతంగా చేయడంలో వ్యవసాయంలో సేంద్రీయ వాడకంతో వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచేలా ఈ యాత్ర కొనసాగింది.

NSD

**PRHLADJOSHI**

మధ్యప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఓంకారేశ్వర్ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు , ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ మధ్యప్రదేశ్‌లో మొదటిది కాగా, దేశంలోని అతిపెద్ద తేలియాడే సోలార్ ప్రాజెక్టులలో ఒకటి. ఈ సందర్భంగా మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ... ఇదొక విశిష్టమైన ప్రాజెక్టు అని అన్నారు. దేశంలో ఈ రంగంలో 90 గిగావాట్ల సామర్థ్యం ఉందని , దీనిని ప్రోత్సహించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. 2030 నాటికి 500 గిగావాట్ల విద్యుత్‌ను, 2047 నాటికి 1,800 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

NSD

**RAILWAYS - MAHA KUMBH**

మహా కుంభమేళా 2025 సందర్భంగా యాత్రికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ 13 వేల రైళ్లను నడపనుంది. వీటిలో 10 వేల సాధారణ రైళ్లు, 3 వేల ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. ఈ రైళ్లు మేళాకు ముందు, తర్వాత 2-3 అదనపు రోజులతో సహా 50 రోజుల పాటు నడుపుతారు. ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహా కుంభమేళాకు సుమారు 40 కోట్ల మంది ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నారు. ఉత్తర మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శశికాంత్ త్రిపాఠి మాట్లాడుతూ... యాత్రికులకు సురక్షితమైన ప్రయాణం అందించేందుకు రైల్వే శాఖ ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా , యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద మహా కుంభమేళా జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరుగుతుంది.

NSD

**KUMBAMELA**

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మహా కుంభమేళా 2025 వైభవాన్ని స్పెయిన్ , మాడ్రిడ్‌లో జరిగే అంతర్జాతీయ పర్యాటక ప్రదర్శనలో ప్రచారం చేసేంధుకు ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. ఆధ్యాత్మి కంగా, చారిత్రకంగా, సాంస్కృతిక వారసత్వంగా మహా

కుంభమేళా విశిష్టతను ప్రముఖంగా ప్రస్తావిస్తుంది. ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు హాజరవుతారు.

NSD

**CHHATTISGARH-JOURNALIST MURDER**

ఛత్తీస్‌గఢ్‌లో బీజాపూర్ జిల్లాకు చెందిన జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాజధాని రాయ్‌పూర్‌లో నిన్న విలేకరుల సమావేశంలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి, హోం మంత్రి విజయ్ శర్మ ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు పదకొండు మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం – సిట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లాకు చెందిన జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ జనవరి 1 నుండి కనిపించకుండా పోయారు. శుక్రవారం సాయంత్రం, సెప్టిక్ ట్యాంక్ నుండి అతని మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

NSD

**BJP CANDIDATE LIST**

రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 29 మంది అభ్యర్థులతో మొదటి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ అసెంబ్లీ స్థానానికి మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు వ్యతిరేకంగా మాజీ ఎంపీ పర్వేష్ వర్మను బిజెపి పోటీలోకి దింపింది. మాజీ బిజెపి నేత సతీష్ ఉపాధ్యాయ మాల్వియా నగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా, ఇటీవల బీజేపీలో చేరిన మాజీ ఆమ్ ఆద్మీ పార్టీ నేత కైలాష్ గెహ్లోట్ బిజ్వసన్ స్థానం కోసం పోటీ చేస్తారు. బిజెపి పార్టీ అభ్యర్థి అరవింద్ సింగ్ లవ్లీ గాంధీనగర్ నుంచి, ఆ పార్టీ నేత మంజిందర్ సింగ్ సిర్సా , రాజోరి గార్డెన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి , విజయేందర్ గుప్తా రోహిణి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తారు.

- **ఎస్ ఎస్ డి**

**PAK BLAST**

పాకిస్థాన్‌లో, బలూచిస్తాన్‌లోని టర్బత్‌లోని ధాంగ్ ప్రాంతంలో ప్రయాణికుల, పోలీసు వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని జరిపిన ఆత్మాహుతి బాంబు పేలుడు జరుగింది. ఈ దాడి లో ఎనిమిది మంది భద్రతా సిబ్బంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. వేర్పాటువాద గ్రూపు బలూచ్ లిబరేషన్ ఆర్మీ -బీఎల్ఏ ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది. ఆత్మాహుతి పేలుడు తర్వాత , పోలీసులు, భద్రతా బలగాలు పేలుడు జరిగిన ప్రదేశానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. సహాయక బృందాలు గాయపడిన వారిని , మరణించిన వారిని స్థానిక ఆసుపత్రులకు తరలించాయి . గాయపడిన వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

NSD

**IMD WEATHER**

జమ్మూ-కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈరోజు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు , మంచు కురుస్తుందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. రాబోయే రెండు రోజుల్లో పంజాబ్, హర్యానా, చండీగఢ్, వాయువ్య ఉత్తరప్రదేశ్‌లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. రేపు ఉత్తరాఖండ్‌లో చెదురుమదురు వర్షాలు లేదా మంచు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది. రానున్న మూడు రోజుల్లో వాయువ్య భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ పెరుగుతాయని , వచ్చే మూడు రోజుల్లో మధ్య, తూర్పు భారతదేశంలో కనిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పే మి ఉండదని కూడా IMD అంచనా వేసింది.

NSD

**TEST CRICKET - BGT- TARGET**

సిడ్నీలో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఐదవ , చివరి టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఆస్ట్రేలియా ముందు భారత్ 162 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. 6 వికెట్లకు 141 పరుగుల ఓవర్‌నైట్ స్కోరు తో భారత్ తమ రెండవ ఇన్నింగ్స్ ను పునఃప్రారంభించిం ది. మరో 16

పరుగులు మాత్రమే చేసి 157 పరుగులకు ఆలౌటయింది.

NSD

**SHUKLA MP-I 05.01.2025**

**PM - DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple developmental projects in Delhi worth over 12,200 crore rupees today. A 13-kilometer stretch of the Delhi-Ghaziabad-Meerut Namo Bharat corridor between Sahibabad and New Ashok Nagar, worth around 4,600 crore rupees, will also be inaugurated by the Prime Minister. He will also undertake a ride on the Namo Bharat Train from Sahibabad RRTS Station to New Ashok Nagar RRTS Station. Mr. Modi will also inaugurate a 2.8-kilometer stretch between Janakpuri and Krishna Park of Delhi Metro Phase-IV, worth around 1,200 crore rupees. The areas of West Delhi, such as Krishna Park, parts of Vikaspuri, Janakpuri, and others, will benefit from this new route. Besides, PM Modi will lay the foundation stone of the 26.5 km Rithala-Kundli section of Delhi Metro Phase-IV, worth around 6,230 crore rupees. This corridor will connect Rithala in Delhi to Nathupur (Kundli) in Haryana. He will also lay the foundation stone for the new state-of-the-art building for the Central Ayurveda Research Institute (CARI) at Rohini, New Delhi. The campus will provide state-of-the-art healthcare and medical infrastructure. The inauguration of the project will help enhance regional connectivity and ensure ease of travel for the people of Delhi.

**CB/SUMIT/0359**

**CABINET:**

Telangana Chief Minister A Revanth Reddy has announced the state cabinet decision to provide 12 thousand rupees per acre per annum of agricultural land under the Rythu Bharosa scheme. This is an increase from the assistance of 10 thousand rupees that is being provided to farmers. He also announced 12 thousand rupees per year to landless agricultural families under the proposed scheme named as the Indiramma Aatmeeya Bharosa scheme. Ahead of the Assembly elections held in 2023, the Congress party had promised to increase the financial support to farmers under the Rythu Bharosa Scheme and to provide financial assistance to

land less agriculture labourers. Briefing the media about the state cabinet decisions last night in Hyderabad, Mr Reddy announced that the new ration cards will be issued to eligible beneficiaries who currently don't have one. He said these three schemes will be implemented from 26th of this month, commemorating the 75 years of the Republic Day. The Chief Minister made it clear that uncultivated lands, hills, where mining operations are taking place, lands acquired for roads, agricultural lands converted for real estate and industries, and lands acquired from farmers by the state government will not be eligible for Rythu Bharosa scheme. He also said revenue officials will hold gram sabhas in all the panchayats and inform the people about which lands will be eligible for Rythu Bharosa and which will not.

**----MSL**

**SHUKLA MP-I 05.01.2025**

**US NSA - INDIA VISIT**

US National Security Advisor Jake Sullivan will arrive in New Delhi today on a two-day visit to India hold talks with National Security Advisor Ajit Doval. The two leaders are expected to discuss a range of issues including space, defense, and strategic technology cooperation to shared security priorities in the Indo-Pacific and beyond. During his visit, Mr. Sullivan will also meet External Affairs Minister S Jaishankar and other Indian leaders. He will also visit the Indian Institute of Technology Delhi, where he will meet with young Indian entrepreneurs and give a speech outlining the significant steps India and the US have taken together to strengthen their innovation alliance under the initiative on Critical and Emerging Technology (iCET). The visit takes place just before President Joe Biden leaves office on January 20, ahead of the inauguration of Mr Donald Trump as the 47th US President. Mr Jaishankar had recently visited Washington and had a meeting with Mr Sullivan too.

**Various Sources/0500**

**SKS NP-I 04.01.2025**

**SHAH MET SADHGURU**

Union Home Minister Amit Shah today met Jaggi Vasudev, famously known as Sadhguru, the founder of Isha Foundation based in Coimbatore, Tamil Nadu. In a social media post, the Home Minister wrote, he is delighted to meet Shri Sadhguru Jaggi Vasudev Ji. He had a discussion about Indian spirituality and its role in transforming societies. Sadhguru Jaggi Vasudev reacted to HM Shah's tweet, saying, pleasure meeting

Hon'ble Home Minister of Bharat. His engagement and interest in the civilizational aspects of our Nation is admirable. Sadhguru, who has been advocating for protecting the environment against climate change, is leading many initiatives like Project GreenHands (PGH), Rally for Rivers, Cauvery Calling, and the Journey to Save Soil. In 2017, he received the Padma Vibhushan, India's second-highest civilian award, for his contributions to spirituality and humanitarian services. In 2022, Sadhguru completed a 100-day motorcycle journey from London to India to bring attention to his 'Journey to Save Soil' campaign, which focuses on raising awareness about soil degradation issues and the benefits of using organic matter in farming. Earlier in the day, Home Minister Amit Shah also met Hindu spiritual guru, writer and philosopher Swami Avdheshanand Giri Ji Maharaj.

<>**IANS/0005 HRS**

**GAURAV :MEENU EP-I 04-01-2025**

**CHHATTISGARH-JOURNALIST MURDER**

In Chhattisgarh, police have arrested three accused in the murder case of journalist Mukesh Chandrakar from Bijapur district. Addressing a press conference in the capital, Raipur, today, Deputy Chief Minister and Home Minister Vijay Sharma said that an eleven-member Special Investigation Team (SIT) has been formed to investigate the incident. Journalist Mukesh Chandrakar from Bijapur district in the Bastar division had been missing since January 1. Late last evening, the police recovered his body from a septic tank on the premises of a local contractor.

**<>Vikalp Shukla/CHHATTISGARH/MAIL/1947 HRS.**

**SHUKLA :: AARTI MP-I 05.01.2025**

**RAILWAYS - MAHA KUMBH**

Indian Railways will operate 13,000 trains during Maha Kumbh Mela 2025 to cater the massive influx of pilgrims. These include 10,000 regular trains and 3,000 special trains. These trains will be run over 50 days, including 2-3 additional days before and after the event. Maha Kumbh Mela in Prayagraj is expected to draw a massive crowd of around 40 crore people, posing a significant challenge for crowd management. Chief Public Relations Officer (CPRO) of North Central Railway, Shashikant Tripathi said that Railways has devised a plan to ensure a smooth and safe experience for the pilgrims. He said, the movement of people will be kept uni-

directional to prevent chaos and congestion. Passengers will be directed to the 'Yatri-Kendra' before proceeding to their respective platforms, reducing confusion and congestion. The government and railway authorities are working together to ensure seamless communication, transportation, and amenities for the millions of devotees and visitors. The Maha Kumbh Mela is scheduled to take place from January 13 to February 26, 2025, at the confluence of the Ganges, Yamuna, and Sarasvati rivers in Prayagraj. The event is expected to be a grand celebration, with various spiritual, cultural, and tourist attractions.

**VARIOUS SOURCES/0550**

**SHUKLA MP-I 05.01.2025**

**MAHA KUMBH - INTERNATIONAL**

Uttar Pradesh government will promote Maha Kumbh Mela 2025 at international tourism fair in Spain. Maha Kumbh Mela will be presented as a cultural heritage of humanity, highlighting its spiritual, historical and cultural significance. Uttar Pradesh Tourism Department has prepared a plan to present the grandeur of Maha Kumbh on the global stage, ensuring maximum visibility at the international tourism fair in Madrid. Invites will also be sent to people from across the world to experience this magnificent event while also showcasing other diverse tourism offerings and special attractions of Uttar Pradesh. The tourism fair will feature thematic grand pavilions focusing on Maha Kumbh 2025 and Uttar Pradesh's rich cultural legacy. Engagement will also be established with various tourism sector representatives, including tour operators from host countries and neighboring regions.

**IANS/0522**

**SKS NP-II 04.01.2025**

**PAK BLAST**

In Pakistan, a suicide bomb blast targeting a passenger van and a police vehicle in the Dhang area of Turbat, Balochistan has killed at least eight security personnel and injured more than 40 others. The separatist group Baloch Liberation Army (BLA) has claimed responsibility for the attack. A large explosion was heard when a passenger van and a police security vehicle adjacent to the van were targeted. It was later revealed that the majority of the passengers travelling in the van were also security officials. Following the suicide blast, contingents of police and security forces reached the blast site and cordoned off the area. Rescue teams

rushed the injured and the deceased to local hospitals, who later confirmed the number of casualties, adding that most of the injured brought to the hospital were in critical condition. Baloch Liberation Army (BLA) faction Majeed Brigade claimed responsibility for the attack. In a statement, BLA said, Majeed brigade Firdayee (suicide bomber) unit of Baloch Liberation Army, today carried out a Fidayeen attack on a convoy of the occupying Pakistani army in Turbat, eliminating several military personnel. The latest attack is part of an ongoing series of attacks by the BLA in Balochistan targeting military convoys, security checkposts and police vehicles.

<>**IANS/0018 HRS**

**SHUKLA MP-I 05.01.2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall and snowfall over Jammu-Kashmir, Ladakh, and Himachal Pradesh today. It has also predicted isolated rainfall accompanied with thunderstorms over Punjab, Haryana, Chandigarh, and northwest Uttar Pradesh in the coming two days. IMD said scattered rainfall or snowfall is also expected over Uttarakhand tomorrow. IMD predicts a gradual rise in minimum temperatures by 2 to 3 degrees Celsius over Northwest India over the next three days. It also said that there will be no significant change in minimum temperatures over Central and East India during the next three days. **SUMIT/0643**

**SHUKLA MP-II 05.01.2025**

**TEST CRICKET - BGT- TARGET**

In Test Cricket, India have set a target of 162 runs before Australia, on Day 3 of the fifth and final Test Match of Border-Gavaskar Trophy in Sydney. The visitors resumed their second innings this morning, from their overnight score of 141 for 6. However, they could add only 16 runs to the scoreboard, before being bowled out for 157 runs. For Australia, Sott Boland took 6 wickets, while skipper Pat Cummins bagged 3. Earlier yesterday, Australia's batting line-up collapsed as the Hosts were bundled out at 181, falling four runs short of India’s first-innings score of 185. Mohammed Siraj and Prasidh Krishna bagged three wickets each, while skipper Jasprit Bumrah and Nitish Kumar Reddy took 2 wickets each.

<><><>**VISHNU/NET/CB/0554**